# యషువ మెస్సీయ మరణ-పునరుత్థాన దినములు

## The Impalement and Resurrection of Yahshua Messiah

యషువ మెస్సీయ పస్కా పశువుగా (1కొరింథీ 5:7) బైబిలు క్యాలెండరు ననుసరించి మొదటినెల 14వ దినమున (సంఖ్యా 28:16) మరణించాడు. లేఖనముల ప్రకారంగా ఆయన పుట్టి ఆయన మరణించవలసి ఉంది (1కొరింథీ15:3,4) అక్షరానుసారమైన ప్రవచనం ప్రకారం ఆయన అర్ధవారమున (బుధవారము) బలులు, నైవేద్యములు నిలిపివేయవలసిఉన్నది (దానియేలు 9:27) మొదటి నెల 14వ తేదీ లేఖనాల ప్రకారం అర్ధవారమైయుండాలి గాని శుక్రవారము కానేకాదు. గనుక గుడ్ ఫ్రై డే - ఈస్టర్ సన్ డే అనునది కేథలిక్‌ల కల్పన, ప్రొటెస్టంటు సంఘాలు కేథలిక్కుల అబద్ధాన్ని నమ్మి ప్రచారం చేయుట సాతాను పని. పస్కా □□□□□□□□□ అని ఉండవలసిన చోట ఈస్టర్ □□□□□□□□□ అనే పదాన్ని బైబిలు తర్జుమాదారులు కలిపి చెరిపారు: అ॥కార్య 12:4 లోని వాక్యం తెలుగు బైబిల్లోను, ఇంగ్లీషు బైబిల్లోను చూడండి, మెస్సీయ మరణ దినమును తేదీతోను అర్ధవారముతోను ముడిపడి బైబిలు చెపుతుండగా, ఈ బోధకులందరూ గుడ్ ఫ్రై డే అంటూ వారమును పట్టుకొని ప్రజలను మోసగించుట ఏమిటి? సర్వలోకమును మోసపుచ్చుచున్న సాతాను (ప్రకటన 12:9) బోధను ప్రజలు నమ్ముట ఏమిటి? నీసాను 14వ తేదీ అర్ధవారమైన బుధవారమని బైబిలు చెపుతుంటే శుక్రవారమెలా అవుతుంది? అయినా ప్రతీ సం॥ము నీసాను 14 శుక్రవారమే ఎలా వస్తుందో మరి ఈ బోధకులే వివరించాలి.



(సంఖ్యా 21:8,9 యోహాను3:14,15)

వ్యభిచారులైన చెడ్డతరమువారు మెస్సీయను సూచక క్రియ చూపించమని అడిగినపుడు, ప్రవక్తయైన యోనాను గూర్చిన సూచక క్రియను వారికి అనుగ్రహిస్తానని చెపుతూ (యోనా 1:17, మత్తయి 12:40) మూడు రాత్రుళ్ళు - మూడు పగళ్ళు భూగర్భంలో ఉంటానని చెప్పిన ఆయన మాట ఈ అబద్ధపు బోధకులకు, అబద్ధములను నమ్మే విశ్వాసులకు అవసరంలేదా? అరణ్యములో మోషే ఇత్తడి సర్పమును ఎలా ఎత్తెనో అలా మెస్సీయ ఎత్తబడునని (సంఖ్యా 21:8,9, యోహాను 3:14,15) బైబిలు చెపుతుంటే "సిలువ" మీద చనిపోయాడంటూ మ్రానును మరుగుచేసారు. గనుక ప్రియులారా! అబద్ధాలను వదిలి, సత్యమును వెంబడించండి. వెనుక భాగంలోని చార్టును పరిశీలించండి.

**నీసాను 14 బుధవారం** : రమారమి 3 గం॥లకు ఆయన చనిపోయాడు. అది పస్కాను సిద్ధపరచు దినం. (మత్తయి 27:46,50)

**నీసాను 15 గురువారం** : పులియని రొట్టెల పండుగ మొదటి విశ్రాంతి దినం (యోహాను 19:31)

**నీసాను 16 శుక్రవారం** : స్త్రీలు సుగంధ ద్రవ్యాలు సిద్ధపర్చిన దినం (మార్కు 16:1)

**నీసాను 17 శనివారం** : సబ్బాతు రోజు అందరు విశ్రమించిన దినం (లూకా 23:56) అంత్య గడియలలో ఆయన లేచాడు.

**నీసాను 18 ఆదివారం** : స్త్రీలు ఖాళీ సమాధిని దర్శించిన దినం **(మార్కు 16:9-20** వచనములు ప్రాచీన ప్రతులలో లేవు**)**.

గనుక గుడ్ ఫ్రై డే - ఈస్టర్ సన్‌డే అనునది అబద్ధ బోధకుల కట్టుకథ. ఈ పాస్టర్లు చెప్పే కథలన్నీ కల్పనాకథలు, అల్లినవి, అవి వాక్యంలో లేనివి. వాక్యం ద్వారా ఋజువైన సత్యమేమంటే **మెస్సీయ మరణదినము నీసాను 14, ఆయన పునరుత్థానదినము నీసాను 17 అని బైబిలు చెబుతుంది. గనుక గుడ్‌ఫ్రైడే - ఈస్టర్ సండే అనునది వాక్య విరోధ ఆచారం. గనుక మీకేది కావాలో మీరే నిర్ణయించుకోండి?**

వివరములకు సంప్రదించండి :


**A.O.T.L.E - INDIA**

**MALIKIPURAM - 533 253, 08862 - 227613, 9908831613**

**www.aotle-india.org E-mail: isaacekusuma@gmail.com**


# మన ఎలోహీం మరియు సర్వాధికారి యషువ మెస్సీయ నిజమరణ పునరుత్థాన దినములు

## మూడు రాత్రుళ్ళు మూడు పగళ్ళు (72 గం॥లు)

యోనా 1:17, మత్తయి 12:40

రోజుప్రారంభం: రాత్రి ముందు పగలు తరువాత ఆది 1:5, లేవీ 23:32, నెహెమ్యా 13:19, యోహాను 11:9 (పగలు 12 గం॥లు)

| నీసాను 14 | | నీసాను 15 | | నీసాను 16 | | నీసాను 17 | | నీసాను 18 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు |
| పస్కా ఆచరించుట<br>గెత్సెమనెలో ప్రార్థించుట<br>ఆ రాత్రే పట్టబడుట | మ్రానుపై వ్రేలాడుట<br>మరణించిన సమయం<br>సమాధి చేయబడిన సమయం | మొదటి దినము | | రెండవ దినము | | మూడవ దినము | పునరుత్థానుడైన సమయం | ఖాళీ సమాధి | **ఉదయం**<br>మత్తయి : 28:5-10<br>మార్కు 16:2-8<br>లూకా 24:1-12<br>యోహాను 20:1-18<br>**సాయంత్రం**<br>మత్తయి : 28:16-20<br>లూకా 24:13-53<br>యోహాను 20:19-25 |
| బుధవారము | | గురువారము | | శుక్రవారము | | శనివారము | | ఆదివారము | |
| అర్ధవారము దానియేలు 9:27<br>పస్కాను సిద్ధపరుచు దినం సంఖ్య 28:16<br>లేవి 23:5, మార్కు 15:42<br>లూకా 23:54<br>యోహాను 19:14-42<br>**మరణదినము** | | పులియని రొట్టెల పండుగ విశ్రాంతిదినము<br>లేవి 23:7, సంఖ్యా 28:18<br>మార్కు 15:42, లూకా 23:54 | | సుగంధ ద్రవ్యాలు కొనిన రోజు, మార్కు 16:1<br>లూకా 23:55 | | వారపు విశ్రాంతిదినము మత్తయి 28:1<br>సబ్బాతుని ఆచరించిన దినము లూక 23:56<br>ప్రభువు దినము మార్కు 2:28, ప్రకట 1:10<br>**పునరుత్థానదినము** | | సూర్యారాధన దినము<br>ఖాళీ సమాధిని దర్శించినదినము<br>మార్కు 16:9-20 వచనములు ప్రాచీన ప్రతులలో లేవు | |


*Designed by :*

**Bro. Isaac E. Kusuma**

*MALIKIPURAM - 533 253, E.G.Dist., A.P., India*